లైంగిక వేధింపులు.. బాధితురాలి చేతిలో హత్య

గోల్నాక, ఫిబ్రవరి 9: లైంగికంగా వేధిస్తున్న ఓ వ్యక్తిని మహిళ హత్య చేసింది. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం.. పటేల్‌నగర్ నివాసి వాహిద్ పాషా (38) హమాలీ. అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళతో అతడు గురువారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించి, లైంగికంగా వేధించాడు. దీంతో ఆమె కర్ర సహాయంతో కడుపు, చేతులపై బలంగా దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

జూబ్లీహిల్స్ క్లబ్‌లో టెన్నిస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఏసీబీ డీజీ సీవీ.ఆనంద్

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

ఏసీబీ డీజీ సీవీ.ఆనంద్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9: జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో 16వ హైదరాబాద్ ఓపెన్ సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌ను ఏసీబీ డైరెక్టర్ జనరల్ సీవీ.ఆనంద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ నెల 11 వరకు జరుగనున్న టోర్నమెంట్‌లో మొత్తం 408 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పోటీ పడనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీజీ సీవీ. ఆనంద్ మాట్లాడుతూ.. ఫిట్‌నెస్ కోరుకునే వారు రోజుకు కనీసం రెండు గంటల పాటు వ్యాయామం చేయాలన్నారు. అనంతరం సీవీ ఆనంద్ కాసేపు క్రీడాకారులతో టెన్నిస్ ఆడారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ క్లబ్ కార్యదర్శి కిలారు రాజేశ్, కోశాధికారి రమేశ్ చౌదరి, స్పోర్ట్స్ కన్వీనర్ ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్‌పై చెప్పుతో దాడి

బండ్లగూడ, ఫిబ్రవరి 9: ఓ మహిళ ఆర్టీసీ బస్ కండక్టర్‌ను చెప్పుతో కొట్టింది. అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి కథనం ప్రకారం.. శివరాంపల్లికి చెందిన ప్రసన్న శుక్రవారం మెహిదీపట్నం నుంచి ఉప్పల్ వైపు వెళ్లే.. మెహిదీపట్నం డిపోకు చెందిన రూట్ నంబర్ 300 బస్సు పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 122 వద్ద ఎక్కింది. బస్సులో ఎక్కిన తర్వాత ఆమె కోపంతో దూషించడం మొదలుపెట్టింది. ఏం జరిగిందంటూ కండక్టర్ నరసింహా ఆమెను అడిగాడు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహానికి గురైన ఆమె తన చెప్పుతో కండక్టర్‌పై దాడి చేసింది. బాధితుడు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొరియర్‌లో కొకైన్

ట్రాన్స్‌పోర్టర్ నుంచి అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లర్‌గా మారిన స్టాన్లీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 9 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లర్ స్టాన్లీ గోవా జైల్లో ఉంటూ.. అక్కడి నుంచే డ్రగ్ డీలింగ్ నిర్వహించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇటీవల టీ నాబ్, పంజాగుట్ట పోలీసులు కలిసి అరెస్ట్ చేసిన నైజీరియాకు చెందిన ఇవూలా ఉకోడా స్టాన్లీ నెట్‌వర్క్‌పై పోలీసులు ఆరా తీస్తున్నారు. గోవా జైల్లో ఉన్న ఇద్దరు నిందితుల సహాయంతో నైజీరియా, ఇంగ్లాండ్, ఇండోనేషియా తదితర దేశాలలో ఉన్న డ్రగ్స్ డీలర్స్‌కు ఆర్డర్లు ఇచ్చి, కొరియర్ ద్వారా పుణెలోకి మత్తు పదార్థాలు తెప్పించే వాడన్న విషయం బయటపడింది. 2009లో బిజినెస్ వీసాపై భారత్‌కు వచ్చిన స్టాన్లీ.. గోవాలో నివాసిస్తుండగా అక్కడ ఉండే నైజీరియాకు చెందిన డ్రగ్స్ స్మగ్లర్లతో పరిచయం ఏర్పడింది. వారి ద్వారా డ్రగ్ ట్రాన్స్‌పోర్టర్‌గా మారిన విషయం తెలిసిందే. మొదట్లో ముగ్గురు నైజీరియన్లు ఇచ్చే ఆర్డర్లను అమలు చేసిన స్టాన్లీకి, కరోనా తరువాత డ్రగ్ దందా బాగా కలిసొచ్చింది. కరోనా సందర్భంగా అప్పటి వరకు అతడికి ఆర్డర్లు ఇచ్చిన ముగ్గురు నైజీరియన్లు తమ దేశానికి వెళ్లిపోయారు. దీంతో వాళ్ల నెట్‌వర్క్ అంతా స్టాన్లీ చేతికి వచ్చింది. దీంతో దేశ వ్యాప్తంగా 520 మంది వినియోగదారుల డేటాను సేకరించాడు. వారి ద్వారా మరింత మంది వినియోగదారులతో కూడా పరిచయాలు పెంచుకున్నాడు.

జైలు నుంచి ఆర్డర్

గోవా జైల్లో ఉన్న ఇద్దరి ద్వారా స్టాన్లీ విదేశాల నుంచి డ్రగ్స్ తెప్పించాడు. ఈ దందా మొత్తం వాట్సాప్ ద్వారానే నిర్వహించాడు. కొరియర్ ద్వారా డ్రగ్స్ సరఫరా జరిగిందని పోలీసులు గుర్తించారు. ఈ దందా కోసం స్టాన్లీ ప్రత్యేకంగా ఓ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా గోవాలో ఆధార్ కార్డులు కూడా తీసుకున్నారు. కోట్ల రూపాయల విలువజేసే నాణ్యమైన కిలో కొకైన్‌లో.. వివిధ రకాల పదార్థాలు కలిపి నాలుగైదు కిలోలు చేస్తూ వినియోగదారులకు విక్రయించారు. గోవా జైల్లో ఉన్న నిందితులు ఫోన్లు వాడుతున్న విషయాన్ని ఇప్పటికే అక్కడి సంబంధిత అధికారులకు టీనాబ్ పోలీస్ సమాచారమిచ్చారు.

హైదరాబాద్ వైపు ..!

డ్రగ్ స్మగ్లర్లను తెలంగాణ వైపు చూడకుండా ఉండేలా గత కేసీఆర్ ప్రభుత్వం టీనాబ్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ పోలీసులంటే డ్రగ్ డాన్‌లలో వణుకు పుట్టించారు. బడా స్మగ్లర్లను గుర్తించి అరెస్ట్ చేశారు. హైదరాబాద్, తెలంగాణ పేరు చెబితే గోవా, ముంబై, బెంగళూర్ వంటి ప్రాంతాల్లో ఉండే డ్రగ్ స్మగ్లర్లు భయపడ్డారు. అయితే, ఇటీవల ఆయా నెట్‌వర్కులు తిరిగి చురుకుగా మారి.. హైదరాబాద్ వైపు చూస్తున్నట్లు ఇటీవల వెలుగు చూసిన పలు ఘటనల ద్వారా స్పష్టమవుతోంది. ఇప్పటి ప్రభుత్వం డ్రగ్స్‌పై పోరాటం చేస్తామంటున్నా.. అవి మాటల వరకే పరిమితమవుతున్నాయని, చేతల్లో మాపిస్తేనే తిరిగి ఆయా రాష్ట్రాల్లోని డ్రగ్ డాన్‌లకు భయం ఉంటుందని ప్రజలంటున్నారు.

గంజాయి తరలిస్తున్న

ఇద్దరి అరెస్ట్

కొండాపూర్, ఫిబ్రవరి 9: గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.1 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగండ్ల చౌరస్తాలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ ఆటోలో వెళ్తున్న ఇద్దరు ప్రయాణికులు పోలీసులను చూసి బ్యాగులతో పారిపోసాగారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో వారి పేర్లు బాదల్ రౌత్ (24), విష్ణువర్ధన్‌రెడ్డి (19) చెప్పారు. నిందితులిద్దర్ని అదుపులోకి తీసుకుని విచారించగా, గంజాయి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. వీరికి విశ్వ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేశాడని, అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులిద్దర్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

చందానగర్‌లో గంజాయి..

చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపీనగర్ నివాసి ఆనంద్(42) ఇంట్లో గంజాయి చెట్టు పెంచుతున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అక్కడికి వెళ్లి.. చెట్టుతో పాటు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు అరకిలో బరువున్న గంజాయి సీజ్ చేసి, ఆనంద్‌ను రిమాండ్‌కు తరలించినట్లు చందానగర్ పోలీసులు తెలిపారు. ఈ రెండు వేర్వేరు కేసుల్లో రూ.2.25 లక్షల విలువజేసే గంజాయి సీజ్ చేసినట్లు తెలిపారు.

గంజాయి మొక్కను..

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 9: ఇంటివద్ద గంజాయి మొక్క పెంచుతున్న ఓ వ్యక్తి కటకటాలపాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట, భూదేవి హిల్స్ నివాసి దిలీప్ కుమార్ షా(40) ప్రైవేటు ఉద్యోగి. అతడికి గంజాయి సేవించే అలవాటుంది. దీంతో అతడు గంజాయి విత్తనాలను ఇంటి వద్ద నాటాడు. అందులో ఓ మొక్క ఏపుగా పెరిగింది. సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, శుక్రవారం నిందితుడిని అదుపులోకి తీసుకొని.. తదుపరి విచారణ నిమిత్తం జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మాదాపూర్, ఫిబ్రవరి 9: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ శాఖ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మణ్ గౌడ్ కథనం ప్రకారం.. బీరంగూడకు చెందిన బి.అర్జున్‌రెడ్డి (25) ప్రైవేట్ ఉద్యోగి. వచ్చిన జీతం సరిపోకపోవడంతో గంజాయి దందా మొదలుపెట్టాడు. అరకు నుంచి హైదరాబాద్‌కు గంజాయి తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నాడు. ఈ నెల 8న ట్రైన్‌లో గంజాయిని తీసుకొచ్చిన అతడు చందానగర్‌లోని పాపిరెడ్డి కాలనీలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. స్థానికులిచ్చిన ఫిర్యాదు మేరకు ఎక్సైజ్ శాఖ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. అతడి వద్ద 1.5 కేజీల గంజాయి లభించింది. దీంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ఏడాది నుంచి ప్లాన్ అదును చూసి హత్య

యూసుఫ్‌గూడ హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఇద్దరు మహిళలతో సహా ఎనిమిది మంది అరెస్ట్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 9: పాతకక్షల కారణంగా తనను ఎప్పుడైనా చంపేస్తాడన్న భయం ఒకరిది. తన ప్రియురాలిని లోబర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్న కోపం మరొకరిది. వారిద్దరూ కలిసి మరికొంత మంది స్నేహితులతో పాటు వచ్చి పక్కాగా ప్రణాళికను అమలు చేశారు. ఇద్దరు మహిళల సాయంతో హనీట్రాప్ చేసి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లో పుట్టా రాము అలియాస్ సింగోటం రామన్న హత్య కేసును పోలీసులు ఛేదించారు. శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ హరిప్రసాద్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ మేకల శ్రీనివాసులుతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సింగోటం గ్రామానికి చెందిన పుట్టా రాము అలియాస్ సింగోటం రామన్న (36) నిజాంపేటలోని బెవర్లీ ఫార్మ్స్ విల్లాలో నివాసముంటున్నాడు. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లో హిమాంబీ అలియాస్ హసీనా అనే మహిళకు చెందిన భవనంలోని పెంట్‌హౌజ్‌లో పుట్టా రాము దారుణ హత్యకు గురయ్యాడు. కత్తులతో వచ్చిన పదకొండు మంది వ్యక్తులు పుట్టా రామును హత్య చేసి పారిపోయారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

పాత కక్షలతో పాటు యువతి కారణంగా హత్య..

పుట్టా రాము హత్య కేసు దర్యాప్తు ప్రారంభించిన జూబ్లీహిల్స్ పోలీసులు సీసీ ఫుటేజీని సేకరించారు. హత్య అనంతరం 10 మంది పారిపోతున్న దృశ్యాలను సేకరించిన పోలీసులు.. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. హత్య జరిగిన ఇంట్లో ఉంటున్న హిమాంబీ (40)తో పాటు ఆమె కుమార్తె నసీమా(19)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. హత్యకు ముందు మృతుడు రాముకు నసీమా నుంచి ఫోన్ కాల్స్ వెళ్లడంతో ఆమెను ప్రశ్నించగా వ్యవహారం మొత్తం బయటపడింది. జీడిమెట్ల సమీపంలోని రాంరెడ్డినగర్‌కు చెందిన ఇందుగుల మణికంఠ అలియాస్ మణి(30), చింతల్‌కు చెందిన దరావత్ వినోద్‌కుమార్(29)తో సహా మొత్తం 11 మంది పుట్టా రాము హత్యలో పాల్గొన్నారని తేలింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. మణికంఠ, వినోద్‌కుమార్, మహ్మద్ ఖైసర్, కావలి శివకుమార్ అలియాస్ బండ శివ, కప్పల నిఖిల్‌తో పాటు హత్యకు ప్రోత్సహించిన పఠాన్ నసీమా, ఆమె తల్లి హిమామ్‌బీ అలియాస్ హసీనాలను పోలీసులు అరెస్ట్ చేశారు.

చంపేస్తాడన్న భయంతో..

సుమారు ఏడేళ్లుగా పుట్టా రాము, మణికంఠ, వినోద్‌కుమార్‌లకు పరిచయాలు ఉన్నాయని, వీరంతా ఎల్ఎన్‌నగర్‌లో వ్యభిచార గృహం నిర్వహిస్తున్న హిమామ్ బీ అలియాస్ హసీనా ఇంటికి వచ్చి వెళ్తుంటారని తేలింది. పుట్టా రాము, మణికంఠ తదితరులంతా పేట్ బషీరాబాద్ ప్రాంతంలోని నిర్మానుష్య ప్రాంతాల్లో జువ్వా (అండర్ బాహర్ అనే పేకాట) నిర్వహిస్తుంటూ లక్షల్లో సంపాదించి జల్సాలు చేస్తుంటారని తేలింది. కాగా, తనతో పాటు ఉండాల్సిన మణికంఠ ఏడాదిన్నర క్రితం వేరుగా ముఠా ఏర్పాటు చేసుకోవడంతో పాటు పెద్ద ఎత్తున డబ్బు సంపాదిస్తుండటంతో పుట్టా రాముకు, మణికంఠకు గొడవలు జరిగాయి. ఈ గొడవల్లో భాగంగా ఏడాది కిందట పుట్టా రాము తన గ్యాంగ్‌తో కలిసి మణికంఠపై దాడి చేయడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. ఆ ఘటనలో అరెస్టయిన పుట్టా రాము.. ఆ తర్వాత బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. కాగా, ఆస్పత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న మణికంఠ ఎలాగైనా రాము తనను చంపేస్తాడని, అతడిని చంపేస్తే తనకు ఎదురు ఉండదని భావించాడు. కర్ణాటకలోని గుల్బర్గాకు వెళ్లి పది కత్తులు కొనుగోలు చేసి, అదును కోసం చూస్తున్నాడు.

ప్రేయసి కోసం హత్య..

పుట్టారామును ఒకవైపు మణికంఠ చంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. మరోవైపు ఎల్ఎన్‌నగర్‌లోని హిమాంబీతో శారీరక సంబంధం పెట్టుకున్న రాము.. ఆమె కుమార్తె నసీమాను కూడా లోబర్చుకునేందుకు ప్రయత్నిస్తున్న విషయం నసీమా ప్రియుడైన వినోద్‌కుమార్‌కు తెలిసింది. ఈ విషయాన్ని నసీమా, ఆమె తల్లి హిమాంబీ కలిసి మణికంఠకు, వినోద్‌కు చెప్పడంతో వారంతా కలిసి పుట్టా రామును హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం బుధవారం రాత్రి నసీమా ఫోన్ చేసి.. పుట్టారామును గదికి రావాలని, కోరిక తీరుస్తానంటూ నమ్మబలికింది. దీంతో ఎల్ఎన్‌నగర్‌కు వచ్చిన పుట్టా రాము గదిలోకి వెళ్లిన తర్వాత అప్పటికే సమీపంలోనే ఉన్న మణికంఠ, వినోద్‌తో సహా 11 మంది గది లోనికి ప్రవేశించి.. నసీమా ముందే విచక్షణా రహితంగా దాడి చేసి చంపేశారు. అతడి మర్మాంగాలను వినోద్ కోసేశాడు. అనంతరం అక్కడి నుంచే పుట్టా రాము గ్యాంగ్‌లోని ఓ వ్యక్తికి ఫోన్‌చేసి హత్య గురించి చెప్పారు. హత్యలో పాల్గొన్న 11 మంది నిందితులతో పాటు హత్యకు ప్రేరేపించిన పఠాన్ నసీమా, హిమాంబీపై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న మరో ఐదుగురు నిందితుల కోసం గాలిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అల్వాల్ శాఖ (10832)
H.No. 1-6-108/2, భాటియా బేకరీ మొదటి అంతస్తు, MR కృష్ణ రోడ్, సాయి నగర్, అల్వాల్, సికింద్రాబాద్-500015.

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

శ్రీ షేక్ అహ్మద్ మొహిద్దీన్, R/o. ప్లాట్ నం. 103, చంద్రలోక్ హైట్స్, మెహిదీజంగ్ కాలనీ, మౌలాలి, సికింద్రాబాద్-500040 మరియు **శ్రీమతి గౌసియా బేగం,** R/o. ప్లాట్ నం. 103, చంద్రలోక్ హైట్స్, మెహిదీజంగ్ కాలనీ, మౌలాలి, సికింద్రాబాద్-500040 **(రుణగ్రహీతలు)** నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అల్వాల్ శాఖ**కు బకాయి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతోసహా **31-07-2023** నాటికి **రూ. 15,75,843.67 (పదిహేను లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయల అరవై ఏడు పైసలు మాత్రమే)** + ఇతర ఖర్చులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అల్వాల్ శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **28-02-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వేలం కొరకు ఆస్తి వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం వివరాలు దిగువ ఇవ్వబడినవి:
స్థిరాస్తి వివరణ: జాయింట్ సబ్-రిజిస్ట్రార్-11, మల్కాజ్‌గిరి మరియు జిల్లా రిజిస్ట్రార్, రంగారెడ్డి ఈస్ట్ అధికార పరిధిలో రంగారెడ్డి జిల్లా, GHMC మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో మౌలాలి, మెహిదీజంగ్ కాలనీ వద్ద గల సర్వే నం.లు. 357/1 మరియు 357/3లో ప్లాట్ నం.లు. 207, 208, 209, 213, 214 మరియు 215పై ఆవరణ నం. 42-517/2/2, 42-517/2/3, 42-358/1/2/1, 42-358/1/2/3పై నిర్మించిన 2004 చ.గజాల మొత్తంలో 38.81 చ.గజాల విస్తీర్ణపు భూమిలో UDS మరియు 830 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) విస్తీర్ణపు బిల్టప్ ఏరియాతో చంద్రలోక్ హైట్స్, మొదటి అంతస్తులో నంబర్ 103 కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 206 మరియు 216, **దక్షిణం:** ప్లాట్ నం.210, **తూర్పు:** 25' వెడల్పు రోడ్, **పడమర:** 30'' వెడల్పు రోడ్ మరియు **ప్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: 6'-6' వెడల్పు కారిడార్

రిజర్వు ధర : రూ. 22,86,000/- బయానా : రూ. 2,86,000/-

బయానా మొత్తం దాఖలుకు చివరి తేది: 28-02-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు
ఆస్తి తనిఖీ తేది & సమయం: 21-02-2024న ఉ॥ 10.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
బయానా మొత్తం దాఖలుకు చివరి తేది ఇ-వేలం ప్రారంభం రోజున లేదా అలోగా
అస్తుల తనిఖీ కొరకు సంప్రదించు వివరాలు: < 8886202264 > & < మోనాలి ఓఝా, బ్రాంచ్ హెడ్ >

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకొనవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 09-02-2024 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

BEFORE TELANGANA CO-OPERATIVE TRIBUNAL AT HYDERABAD

IA No. 80/2023 in C.TA. No.24 of 2022

Between:
A. Murali Mukund ..Petitioners
And
The Commissioner for Co-operation & Registrar Co-operative Societies and 14 others ..Respondents

To,
1. Smt. D.Suneela Reddy D/o. V.Krishna Reddy, Vice President, Jubilee Hills Cooperative House Building Society Ltd., R/o.Jubilee Hills, Hyderabad, Telangana.
2. Garikapati Srinivasu S/o. G.Narasimha Rao, R/o. Plot No.114, Road No.10, Jubilee Hills, Hyderabad.
3. R.Madhava Reddy S/o. Late Y.Yella Reddy, Plot No.68, Road No.9, Jubilee Hills, Hyderabad-500033.
4. Sujatha Seelam W/o. J.D.Seelam, Plot No. 12, Sangmeshwara Nilayam No.3, Durga Nagar Colony, Karmanghat, Hyderabad.

Take notice that above named Petitioners filed a petition in IA No. 80/2023 in CTA No. 24/2022 against you and other Managing Committee members of the JHCH Society under Contempt of Courts Act.

Further take notice that above IA No. 80/2023 is posted on 22-2-2024 for your appearance at 10.30 am before Co-op Tribunal, Chandra Vihar, Hyderabad, in person or through Advocate, failing which, case will be decided exparte in your absence.

(by order of the Co-op Tribunal dt. 8.2.2024)

Sd/- N. Rajeshwar Rao
Advocate
Road No.12, Banjara Hills, Hyderabad.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS
★ శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING
★ SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

PACKERS & MOVERS
★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL
★ చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE
★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES
★ ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

BUSINESS OFFER
★ శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

INVESTMENT
★ ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

OLD AGE HOME
★ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS
★ మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883
★ 29/02-రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★20/07-బద్రీ, కేదార్. భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

దర్శనం టూర్స్ & ట్రావెల్స్
★ 5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05-చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

TV REPAIR
★ Laxmi Electronics, LG, Sony, Samsung, All Company LED, LCD TV Repairs at your home. 30 Yrs. Exp. Laxmi Electronics. 7995837063. NT-319954

PLOT FOR SALE
★ 605 చ.గజాల ప్లాట్ (5 గుంటలు) కేవలం రూ. 3 లక్షలు మాత్రమే నారాయణఖేడ్‌లో. స్పాట్ రిజి॥, పాస్ బుక్, రైతుబంధు, PM కిసాన్. Cont: 8500664291. NT-319700
★ 100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్